పత్రికా ప్రకటన **PRESS RELEASE**


సమాచార విభాగము, కేంద్రీయ కార్యాలయము **భారతీయ రిజర్వ్ బ్యాంక్**

ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబయి-400001 వెబ్ సైట్ : www.rbi.org.in

ఫోన్: 91 22 2266 0502 ఇ-మైల్ : helpdoc@rbi.org.in

ఫ్యాక్స్: 91 22 2266 0358


---

సెప్టెంబర్ 03, 2015

**బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (AACS), సెక్షన్ 35 A- చౌండేశ్వరి సహకారి బ్యాంక్ లిమిటెడ్, ఇచల్‌కరంజి, కొల్హాపూర్**

ఆగస్ట్ 28, 2014 తేదీన జారీ చేసిన ఉత్తరువులు UBD.CO.BSD-I/D-07/12.22.044/2014-15 ద్వారా, చౌండేశ్వరి సహకారి బ్యాంక్ లిమిటెడ్, ఇచల్‌కరంజి, కొల్హాపూర్, ఆగస్ట్ 30, 2014 పని ముగింపు వేళ నుంచి, ఆరు నెలలు, రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాల పరిధిలోకి తేబడింది.

పై నిర్దేశాల కాల అవధి, ఫిబ్రవరి 5, 2015 జారీ చేయబడ్డ ఉత్తరువుల ద్వారా, మరొక ఆరు నెలలు, అనగా మార్చ్ 01, 2015 నుంచి ఆగస్ట్ 31, 2015 వరకు పొడిగించబడింది. ఇందుమూలముగా ప్రజలకు తెలియచేయడమేమనగా, ఆగస్ట్ 28, 2014 మరియు ఫిబ్రవరి 5, 2015 న జారీచేయబడ్డ ఉత్తరువుల కాల వ్యవధి, జులై 31, 2015 న మాచే సవరించబడ్డ ఉత్తరువుల ద్వారా, సెప్టెంబర్ 1, 2015 నుంచి మరొక మూడు నెలలు పొడిగించబడింది. అయితే, ఈ నిర్ణయాన్ని సమీక్షించవచ్చు. ఇతర షరతులు, నిబంధనల్లో ఏ మార్పూ లేదు.

పై మార్పుల్ని సూచిస్తూ జులై 31, 2015 న జారీ చేసిన ఉత్తరువుల ప్రతి, ప్రజల సమాచారం కోసం, చౌండేశ్వరి సహకారి బ్యాంక్ ఆవరణలో ప్రదర్శించబడింది.

బ్యాంక్‌యొక్క ఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగు పడడం వల్లనే, రిజర్వ్ బ్యాంక్, పైన తెలిపిన మార్పులు చేయడం జరిగింది అని ఎంతమాత్రము భావించరాదు.

అజిత్ ప్రసాద్

అసిస్టెంట్ జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన: 2015-2016/581